



క్రైమ్ THE మిర్రర్®
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
సోమవారం 16 -06-2025 పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్

# అంగరంగ వైభవంగా నూకాంబిక అమ్మవారి జాతర

### తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక బోనాల పండుగ

### ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యేలు అరికెపూడి గాంధీ, మాధవరం కృష్ణారావు




**కూకట్ పల్లి, జూన్ 15 (క్రైమ్ మిర్రర్) :** తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక బోనాల పండుగ అని పీఏసీ చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ, కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. ఆదివారం శేరిలింగంపల్లి నియోజకవర్గం, ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని సాయి నగర్ లో గల శ్రీ శ్రీ శ్రీ ఎర్రపోచమ్మ ఆలయం ప్రాంగణంలో అమ్మవారికి సారే, ఘట్టాలు ఊరేగింపు ఎర్ర పోచమ్మ గుడి నుండి చిత్తారమ్మ ఆలయం వరకు శ్రీ గౌరి గవర సేవా సంఘం

2లో



## ఉప ముఖ్యమంత్రికి శుభాకాంక్షలు తెలిపిన యేల్మేటి అమరేందర్ రెడ్డి

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి జన్మదిన సందర్భంగా కంటెస్టెడ్ ఎమ్మెల్యే టిపిసిసి కార్యదర్శి యేల్మేటి అమరేందర్ రెడ్డి ప్రజా భవన్ లో మల్లు బట్టి విక్రమార్కని కలిసి శాలువాతో సన్మానించి పుష్పగుచ్ఛంతో జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలోబాబు రావు, అహ్మద్ బాం, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.



తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కని వారి అధికారిక నివాసంలో కలసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన మాజీ మేయర్ చిగిరింత పారిజాత నరసింహారెడ్డి దంపతులు(బాలాపూర్ క్రైమ్ మిర్రర్)

## ఆర్యవైశ్య సేవా స్ఫూర్తి సమస్త లోకానికి ఆదర్శం

**ఆర్యవైశ్యులు అని రంగాల్లో అగ్రస్థానంలో నిలవాలి**

**ఆర్యవైశ్య భవన నిర్మాణానికి సహకరిస్తా :. పద్మావతి రెడ్డి**

**కోదాడ జూన్ 15 ( క్రైమ్ మిర్రర్ ):** కోదాడ: ఆర్యవైశ్యులు అన్ని రంగాల్లో అగ్ర స్థానంలో నిలవాలని కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి అన్నారు. ఆదివారం స్థానిక గుడు గుంట్ల అప్పయ్య ఫంక్షన్ హాల్ లో సూర్యాపేట జిల్లా ఆర్యవైశ్య మహాసభ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవంలో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. గత 30 ఏళ్లుగా మంత్రి ఉత్తం తోపాటు తనకు ఆర్యవైశ్య సంఘాలతో విడదీయని అనుబంధం ఉందని ఆత్మీయ భావాన్ని వ్యక్తం చేశారు. తమ ఇంటి ఆడబిడ్డగా తనను ఆదరిస్తున్నారన్నారు. ఆర్యవైశ్య సేవ స్ఫూర్తి సమస్త లోకానికి ఆదర్శమని కొనియాడారు. ఆర్యవైశ్యుల

2లో



## ప్రాణం తీసిన మృత్యు తీగలు

**ఫుట్‌పాత్‌పై నిద్రిస్తున్న ఇద్దరిపై తెగిపడిన 11 కేవీ కరెంటు తీగలు**

**ఇద్దరు యాచకుల సజీవ దహనం**

**ఎల్బీనగర్‌లోని సాగర్ రింగురోడ్డులో దుర్ఘటన**

# కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో పేదింటి కుటుంబాలకు ఇంటి నిర్మాణ సహకారం



ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ కార్యక్రమంలో

పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు,మాజీ సర్పంచ్ దోనూరు జైపాల్ రెడ్డి

**సంస్థాన్ నారాయణపుర్, (క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపుర్ మండల చిమిర్యాల గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు భూమి పూజ కార్యక్రమ%శీ% కాంగ్రెస్ పార్టీ నాయకులు,చిమిర్యాల మాజీ సర్పంచ్ దోనూరు జైపాల్ రెడ్డి



ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జైపాల్ రెడ్డి మాట్లాడుతూ ప్రజా పాలన ఇందిరమ్మ రాజ్యములో దారిద్ర రేఖకు దిగువన ఉన్న పేద కుటుంబాలకు,ఇల్లు లేని కుటుంబాలను గుర్తించి ఇందిరమ్మ ఇల్లును ఇవ్వటం జరిగింది.ప్రజా పాలనలో పేదలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలైన గృహలక్ష్మి,విద్యార్థులు సన్న బియ్యం,పంపిణీ గృహజ్యోతి,రాజీవ్ యువ వికాసము పథకాలను,గ్రామీణ ప్రాంతాలలో యువతకు చేరవేయాలని సంకల్పముతో కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, ఆదేశానుసార%శీ% పేదలందరికీ పార్టీలకు అతీతంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందివ్వడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు కేసాని రాజు,మండల నాయకులు సుర్వి ముత్యాలు,మాజీ ఉపసర్పంచ్ సుర్వి రాజు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కత్రం చారిటబుల్ ఫౌండేషన్ పేద ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందించడం అభినందనీయం...

కత్రం ఆరోగ్య సేవలను సద్వినియోగం చేసుకోవాలి...

కత్రం శ్రీకాంత్ రెడ్డి సేవా కార్యక్రమాలకు పూర్తి సహాయ సహకారాలు అందిస్తా: ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి







**కోదాడ జూన్ 15 ( క్రైమ్ మిర్రర్ ) :** కోదాడ: కత్రం చారిటబుల్ ఫౌండేషన్ పేద ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందించడం అభినందనీయమని కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి అన్నారు. ఆదివారం కోదాడ బాలుర ఉన్నత పాఠశాలలో కత్రం శ్రీకాంత్ రెడ్డి అభిజ్ఞ రెడ్డి దంపతుల కుమారుడు శివ కార్తికేయ రెడ్డి తొలి పుట్టిన రోజు సందర్భంగా ఏర్పాటు చేసిన క్రొత్త ఆరోగ్య సేవ వాహన ప్రారంభోత్సవం కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వంతోపాటు స్వచ్ఛంద సంస్థలు సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు అయితే పేదలకు మరింత మేలు జరుగుతుందన్నారు ప్రజల కోసం పనిచేస్తామనే వారికి తన వంతు సహకారం అన్నివేళలా ఉంటుందన్నారు శ్రీకాంత్ రెడ్డి ఉన్నత స్థానానికి ఎదిగి పేదలకు విద్య వైద్యం అందించేందుకు చేస్తున్న కృషి అభినందనీయమని కొనియాడారు కత్రం ఆరోగ్య సేవలు ఒక్క కోదాడ నియోజకవర్గానికి కాకుండా రాష్ట్రవ్యాప్తంగా విస్తరించాలని సూచించారు తొలి పుట్టిన రోజు జరుపుకుంటున్న శివ కార్తికేయ కు ఆశీస్సులు అందజేశారు ఫౌండేషన్ వ్యవస్థాపకులు శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ తోటి వారి కోసం నేను సైతం అంటూ తన వంతు బాధ్యతగా పేద ప్రజలకు ఆరోగ్య సేవలు అందించాలని కృషి చేస్తున్నానన్నారు. భవిష్యత్తులో కత్రం ఆరోగ్య సేవలు రాష్ట్రం అంతా విస్తరించేందుకు కృషి చేస్తానన్నారు. ప్రస్తుతం వైద్య సేవలు కోదాడ నియోజకవర్గంలోని కోదాడ, అనంతగిరి, చిలుకూరు, నడిగూడెం మండలాల్లో లోని గ్రామాలకు ఈ వాహనం ద్వారా ఉచితంగా వైద్య సేవలు మందులు అందిస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్రావు జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు వంగవీటి రామారావు కోదాడ ప్రముఖ వైద్యులు డాక్టర్ సుబ్బారావు మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని ప్రమీల అనంతగిరి మండలం మాజీ ఎంపీపీ చందూరు వెంకటేశ్వరరావు మాజీ సర్పంచులు ఎర్నేని బాబు పార సీతయ్య సత్యబాబు కత్రం ఫౌండేషన్ వ్యవస్థాపకులు శ్రీకాంత్ రెడ్డి అభిజ్ఞ రెడ్డి మాజీ జెడ్పిటిసి కొంతం ఉమా శ్రీనివాస్ ఆర్డిఓ సూర్యనారాయణ మండల విద్యాధికారిసలీం షరీఫ్ మడియాల భరత్ రెడ్డి మడియాల సత్యనారాయణ రెడ్డి కత్రం కిరణ్ రెడ్డి మోహన్ రెడ్డి బాబుజి రెడ్డి కత్రం సీతారామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు



# అంగరంగ వైభవంగా నూకాంబిక అమ్మవారి జాతర

కూకట్ పల్లి అధ్యక్షులు దాడి శ్రీనివాసరావు, సెక్రటరీ ఎస్ వెంకటేశ్వరరావు, కే కృష్ణ ప్రసాద్, రాజేష్, సత్య, అప్పలరాజు ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా జరిగింది. తెలంగాణ రాష్ట్ర నూకాంబిక అమ్మవారి జాతర సారె, ఘటాల ఊరేగింపు మహోత్సవానికి కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, స్థానిక కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్, జగద్గిరిగుట్ట సిఐ నరసింహ లతో కలిసి పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ ముఖ్యఅతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పీఏసీ చైర్మన్ గాంధీ మాట్లాడుతూ శ్రీ గౌరి సేవా సంఘం వారి ఆధ్వర్యంలో నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర నూకాంబిక అమ్మవారి జాతర సారె, ఘటాల ఊరేగింపు మహోత్సవం ప్రతి ఏటా అంగరంగ వైభవంగా నిర్వహించుకోవడం చాలా సంతోషకరమైన విషయం అని, శ్రీ శ్రీ శ్రీ ఎర్రపోచమ్మ ఆలయం ప్రాంగణం నుండి చిత్తారమ్మ ఆలయం వరకు ఊరేగింపు గా వెళ్లి అమ్మవారికి బోనాలు సమర్పించడం జరిగిందని అన్నారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అయిన బోనాల పర్వదినం సందర్భంగా కన్నుల పండుగ వాతావరణం లో అంగరంగ వైభవంగా బోనాలు జరుపుకునేందుకు వీలుగా శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని వాడవాడలో బోనాల జాతర వేడుకలను ఎంతో అంగరంగ వైభవంగా జరుపుకోవలనే ఉద్దేశ్యం తో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేయడం జరుగుతుంది అని, ఈ చక్కటి సదవకాశం ను సద్వినియోగం చేసుకోవాలని తెలియచేసారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్ని మతాలను సమానంగా చూస్తున్నారు అని, బోనాలు వైభవంగా నిర్వహించుకునేల అన్ని ఏర్పాట్లు, మౌళిక వసతులు ప్రభుత్వం కలిపిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ యూత్ నాయకులు రామకృష్ణ గౌడ్, ప్రభాకర్, శివరాజ్ గౌడ్, సంతోష్ నాయకులు, కార్యకర్తలు, భక్తులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పల్లపు బుద్ధుని జన్మదిన వేడుకలు

౦- ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పండ్ల పంపిణీ

**చిట్యాల క్రైమ్ మిర్రర్:** తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు పల్లపు బుద్ధుడు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఉరుమడ్ల గ్రామంలో పలువురు నాయకులు కేకు కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అంతకు ముందు పల్లపు బుద్ధుడు జన్మదినం సందర్భంగా కనకదుర్గ దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసిన అనంతరం చిట్యాల పట్టణంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పేషెంట్లకు పండ్లు పంపిణీ చేశారు.బుద్ధుడు మాట్లాడుతూ తన జన్మదినం సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలుపుతున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఒచిట్యాల మార్కెట్ కమిటీ డైరెక్టర్ కోనేటి యాదగిరి, మర్రి రమేష్,పాకాల దినేష్,రూపని యాదయ్య, మర్రి శ్రీకాంత్,ఉయ్యాల నరేష్,గుత్తా రవీందర్ రెడ్డి,మేడబోయిన



శ్రీను,బోయ స్వామి, అనంతుల శంకర్,పాకాల మధు,రూపని ఎల్లయ్య, జహంగీర్, ఉయ్యాల నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

# వేముల మహేందర్ 4వ వర్థంతి సందర్భంగా నిర్వహిస్తున్న సదస్సును జయప్రదం చేయండి

**తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ్మ**

**భువనగిరి, క్రైమ్ మిర్రర్:** ఈనెల 21వ తేదీన వలిగొండ పట్టణంలో నిర్వహిస్తున్న తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మాజీ జిల్లా అధ్యక్షులు, అనేక కూలీ, భూ పోరాటాలు నడిపిన అమరజీవి కామ్రేడ్ వేముల మహేందర్ 4వ వర్ధంతి సందర్భంగా " వ్యవసాయ కార్మికులు - ఉపాధి - పాలకుల వైఖరి " అనే అంశంపై నిర్వహిస్తున్న సదస్సులో వ్యవసాయ కూలీలు, పేదలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ ఒక ప్రకటన ద్వారా పిలుపునిచ్చారు. నేటికీ అనేక మంది వ్యవసాయ కూలీలు గ్రామీణ పేదలు సెంట్ భూమి లేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వెలిబుచ్చారు. జిల్లా వ్యాప్తంగా సంవత్సరాలుగా ప్రభుత్వ భూములను సాగు చేసుకుంటున్న పేదలకు నూతన పాస్ బుక్కులు లేకపోవడంతో అనేక రకాలైన ఇబ్బందులకు గురవుతున్నారని ఇప్పటికైనా ప్రభుత్వం ప్రభుత్వ భూములను సేద్యం చేసుకుంటున్న పేదలందరికీ నూతన పాస్ బుక్కులు ఇవ్వాలని డిమాండ్ చేసినారు. ఇండ్లు, ఇండ్ల స్థలాలు కూడా నేటికీ చాలామందికి లేవని ఇందిరమ్మ ఇండ్లు కాంగ్రెస్



కార్యకర్తలకు కాకుండా ఇల్లు లేని ప్రతి పేదవారికి రాజకీయాలకతీతంగా ఇంటి స్థలం ఇచ్చి ఇంటి నిర్మాణానికి రూ.10 లక్షలు ఇవ్వాలని ప్రభుత్వానికి నర్సింహ సూచించారు. అమరజీవి కామ్రేడ్ వేముల మహేందర్ వర్ధంతి సందర్భంగా నిర్వహిస్తున్న సదస్సుకు ముఖ్య అతిథులుగా అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి బి. వెంకట్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్. వెంకట్రాములు పాల్గొంటున్నారని నర్సింహ తెలియజేశారు.

# జాతీయ మెగా లోక్ అధాలత్తో 16460 కేసుల పరిష్కారం.

**జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్**

**నల్లగొండ ప్రతినిధి(క్రైమ్ మిర్రర్):** జిల్లా పరిధిలోని వివిధ పోలీస్ స్టేషన్ లలో నమోదైన, అండర్ ఇన్వెస్టిగేషన్, కోర్టు విచారణలో ఉన్న ఐపీసీ లోని 706 కేసులను, డ్రంక్ అండ్ డ్రైవ్, ఎంవీ యాక్ట్ కేసుల, ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన 4695 కేసులను, ఈ పెట్టీ 11026 కేసులు, 33 సైబర్ క్రైమ్ కేసులను జాతీయ



లోక్ అధాలత్లో, వివిధ రాజీ పడదగిన కేసులలో తెలంగాణ రాష్ట్ర న్యాయసేవా షెడ్యూల్ ప్రకారం, రాజీ మార్గాన కేసులను పరిష్కరించడానికి, శనివారం నిర్వహించిన జాతీయ మెగా లోక్ అదాలత్ లో, జిల్లా పరిధిలో రాజీ మార్గమే రాజమార్గంగా కేసుల పరిష్కారానికి పోలీస్ అధికారులు, సిబ్బంది పకడ్బందీగా వ్యవహరించి నిందితులు, కక్షిదారులకు సమాచారం అందించి, వారికి అవగాహనా కల్పించి, నల్లగొండ జిల్లా వ్యాప్తంగా లోక్ అదాలత్ లో 16460 కేసులను పరిష్కరించినట్లు జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఒక ప్రకటనలో తెలిపారు. కేసులను పరిష్కరించడంలో చక్కగా వ్యవహరించిన పోలీస్ అధికారులను, సిబ్బందిని, కోర్టు కానిస్టేబుళ్లను జిల్లా ఎస్పీ అభినందించారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**క్రైమ్ మిర్రర్ పెగడపల్లి :** జగిత్యాల జిల్లా పెగడపల్లి మండలంలోని గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2001-2002 పదవతరగతి బ్యాచ్ విద్యార్థులు పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం జరుపుకోవడం జరిగింది.తమకు విద్యా బుద్ధులు నేర్పిన ప్రధానోపాధ్యాయులు రాంచంద్రం అయ్యారు, ఉపాధ్యాయులు లింగంపెల్లి లచ్చయ్య, గంగారెడ్డి రవీందర్ రెడ్డి, భూమయ్య, భీమయ్య, శ్రీనివాస్ లను ఓపెన్ టాప్ జీప్ లో భాజ భజంత్రి లతో ఊరిలో త్రిప్పి, శాలువాలతో పూలమాలలతో సన్మానించడం జరిగింది. వారి చిన్ననాటి జ్ఞాపకాలను పంచుకొని ఆనందించి, తీపి గుర్తులను నెమరు వేసుకున్నారు, ఈ కార్యక్రమంలో గుంటి మల్లేశం, సత్తి రెడ్డి,వేణు, రాజశేఖర్, శ్రీధర్, మనోహర్, రాజు,మంజుల,రణిత, నీలిమ, స్వరూప, లక్ష్మి, రమ, సుధా, సునీత, శ్రీకాంత్,సతీష్, అనిల్, మల్లేష్, శ్రీలత, రజిత,శ్రీకాంత్, మహేందర్, స్వప్న, సత్యనారాయణ, మారుతి,నర్సమ్మ, భారతి, సురేందర్,పద్మ,నరేష్, మధుకర్ పాల్గొన్నారు





# కెవిపిఎస్ కరపత్రాల విడుదల

**చిట్యాల క్రైమ్ మిర్రర్:** జూన్ 22 23 తేదీలలో కట్టంగూర్ లో జరగనున్న కెవిపిఎస్ నల్లగొండ జిల్లా స్థాయి రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వంటెపాక కృష్ణ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు చిట్యాల మండల కేంద్రంలో ఆదివారం నాడు కెవిపిఎస్ కరపత్రాలు ఆయన విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లా స్థాయి క్లాసులకు సంఘం రాష్ట్ర కార్యదర్శి టీ స్కై లాబ్ బాబు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కొండేటి శ్రీను,పాలడుగు నాగార్జున తదితర నాయకులు హాజరు కానున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్,కెవిపియస్ జిల్లా కమిటీ సభ్యులు బొడ్డు బాబురావు, గాదె ఎల్లేష్,బరాల యాదగిరి,పాలు రమేష్,బీంపాక నర్సింహా,బోడ రాజేష్ పాల్గొన్నారు.

# మాజీ మేయర్ ను కలిసిన డివిజన్ నాయకులు



**నిజాంపేట్, క్రైమ్ మిర్రర్:** నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ రెండవ డివిజన్ నాయకులు మాజీ మేయర్ నీల గోపాల్ రెడ్డి, సీనియర్ నాయకుడు గోపాల్ రెడ్డిని ఆదివారం వారి స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. తమ కాలనీలో రోడ్లు, తదితర మౌలిక వసతులను వారి హయంలో కల్పించినందుకు మేయర్ దంపతులకు ప్రత్యేకత కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మహిళా నాయకురాలు పద్మ గౌడ్, డివిజన్ నాయకులు బొట్ల తిరుపతి, శరత్ రెడ్డి, సందీప్, శ్రీ సాయి గౌడ్, వేముల శ్రీనివాస్, గోవిందరావు, విజయ భాస్కర్ రెడ్డి, శివరామకృష్ణ ఎన్నారై కాలనీ వాసులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి స్నేహితుల ఆర్థిక సహాయం..

**హైదరాబాద్(క్రైమ్ మిర్రర్):** సామాజిక తనిఖీ వ్యవస్థలో ఎన్నో ఏండ్ల నుండి కలిసి పని చేసిన, స్నేహ బంధాన్ని నెమరేసుకుంటూ, అనారోగ్య కారణంగా చనిపోయిన మాజీ ఎస్ఆర్పి అబ్బనబోని ఆంజనేయులు గౌడ్, కుటుంబానికి సామాజిక తనిఖీ సంస్థ మాజీ, ప్రస్తుత డిఆర్పీ, బిఆర్పి లు అండగా నిలిచారు. వారితో కలిసి పని చేసిన సందర్భాలను నెమరేసుకుంటూ, మృతుడి కుటుంబానికి ఒక లక్ష పదివేల రూపాయల నగదును, కుటుంబ సభ్యులకు స్నేహితులు జమచేసి అందించారు. గతంలో కలిసి పని చేసిన జ్ఞాపకాలకు విలువిస్తూ, స్నేహితులు కలిసి ఆపన్న హస్తంగా మారి చేసిన పనిని పలువురు అభినందించారు. సుఖాలలోనే కాకుండా, కష్టంలో కూడా అండగా ఉండటమే నిజమైన స్నేహమని ఈ సందర్భంగా షాట్ సంస్థ కుటుంబ సభ్యులు నిరూపించారు. తమలో ఎవరికి ఏ ఆపద వచ్చినా ఈ విధమైన ఆర్థిక సహకారాలు చేసుకోవాలని నిర్ణయం తీసుకున్న, స్నేహితుల నిర్ణయం అందరికి ఆదర్శంగా నిలిచింది..





## భువనగిరి రేణుక ఎల్లమ్మ తల్లిని దర్శించుకున్న ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య పిఆర్ఓ ఆదిమూలం సురేష్.

**భువనగిరి క్రైమ్ మిర్రర్: యాదాద్రి భువనగిరి జిల్లా** భువనగిరి మండలం పగిడిపల్లి గ్రామ సమీపంలోని శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి ఆలయంలో ఆదివారం రోజు ఉదయం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య పిఆర్వో ఆదిమూలం సురేష్ కుటుంబ సభ్యులతో కలసి ఎల్లమ్మతల్లిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసి మొక్కలు తీర్చుకున్నారు.. భక్తుల సందడి నెలకొన్నది. తెలంగాణ రాష్ట్ర నలుమూలల నుండి అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు..అమ్మవారిని దర్శించుకోవడం సంతోషంగా ఉందని, రేణుక ఎల్లమ్మ తల్లి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఈ సందర్భంగా వేడుకున్నారు, ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ తోటకూర వెంకటేష్ యాదవ్,యూత్ కాంగ్రెస్ నాయకులు క్యాసాగళ్ల చందు, ఆదిమూలం వీరస్వామి,వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ డాక్టర్ అవార్డు అందుకున్న చర్మ వైద్యులు డా.యశ్వంత్ తోడేటి




**భువనగిరి క్రైమ్ మిర్రర్: యాదాద్రి భువనగిరి జిల్లా:** హైదరాబాదులో నోవా హొటల్ సుమన్ టీవీ డాక్టర్స్ 2025 అవార్డు కార్యక్రమంలో భాగంగా యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి చెందిన శ్రీకృష్ణ స్కిన్ కేర్ హాస్పిటల్ చర్మ వైద్య నిపుణులు డాక్టర్ యశ్వంత్ తోడేటి ఉత్తమ డాక్టర్ అవార్డును సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె నారాయణ అవార్డు అందజేశారు. అనంతరం శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా మరియు పట్టణ పరిసర ప్రాంతాలు చెందిన ప్రజలకు మంచి వైద్యం అందిస్తూ అనునిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ, చర్మవ్యాధుల నివారణకు క్యాంపులు పెట్టి చైతన్యం పరుస్తూ దానికి తీసుకోవలసిన జాగ్రత్తలు కూడా వివరించారు. అనేక సేవా కార్యక్రమాలు చేసిన సందర్భంలో నన్ను గుర్తించి సుమన్ టీవీ డాక్టర్స్ అవార్డు 2025 ఉత్తమ డాక్టర్ అవార్డు రావడం చాలా సంతోషకరమని అన్నారు. పలువురు డాక్టర్స్ శుభాకాంక్షలు తెలిపారు.


# సుపరిపాలనకు కేరాఫ్ మోడీ పాలన

### 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా భారత్

### డివిజన్ల అభివృద్ధికి తీవ్రంగా కృషి చేసిన బిజెపి కార్పొరేటర్లు



**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** ఈ 11 ఏళ్ల కాలంలో దేశ వ్యాప్తంగా నరేంద్ర మోదీ చేసిన అభివృద్ధి పథకాలు, సాధించిన ఆరి?క ప్రగతి ఫలాలను ప్రజలకు అందించి నరేంద్ర మోడీ సుపరిపాలన అందించారని బిజెపి నేతలు కొనియాడారు. భారతీయ జనతా పార్టీ మోదీ ప్రభుత్వ 11ఏళ్ల పాలనపై రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్ ఆదేశాల మేరకు బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు రామిడి వీర కర్ణ రెడ్డి అధ్యక్షతన బిజెపి విస్తృత స్థాయి సమావేశం తోట జంగా రెడ్డి గార్డెన్ లో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందెల శ్రీరాములు యాదవ్, కొలను శంకర్ రెడ్డి పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 11 ఏళ్ల మోదీ పాలన సూపరిపాలనకు కేర్ ఆఫ్ అడ్రస్ అని, 2014 నుంచి ఇప్పటి వరకు దేశ అభివృద్ధిలో మోదీ తనదైన ముద్ర వేసి 2047 నాటికి భారత్ దేశం అభివృద్ధి చెందిన దేశంగా మొదటి స్థానంలో ఉండాలన్నదే ప్రధాని మోదీ లక్ష్య మని ఈ 11ఏళ్లలో భారత్ అన్ని రంగాల్లో ఊహించని పురోగతి సాధించిందని, దేశ అభివృద్ధి, రక్షణ రంగం బలోపేతం విషయంలో ప్రపంచంలోనే నెంబర్ వన్ గా నిలిచి వికసిత్ భారత్ లక్ష్యంతో ప్రధాని మోదీ పనిచేస్తున్న తీరు ప్రపంచానికే ఆదర్శనీయమని గత 60 ఏళ్లలో చేయలేని ఎన్నో అభివృద్ధి పనులు ఈ 11ఏళ్లలో చూపామని, తెలంగాణాలో ఈ 11 ఏళ్లలో 2లక్షల కోట్లతో జాతీయ రహదారుల నిర్మాణం, మరో 2 లక్షలు కోట్లతో ప్రతిపాదనలు, 5వేల కిలోమీటర్లకు పైగా జాతీయ రహదారుల నిర్మాణం జరిగిందని 32 జిల్లాలకు జాతీయ రహదారితో అనుసంధానం, తెలంగాణ ఏర్పడినప్పటి నుంచి 335 కిలోమీటర్ల కొత్త రైల్వే లైన్లు, 10వేల కిలోమీటర్లు డబ్లింగ్, ట్రిప్లింగ్, ఎన్నో ఏళ్లుగా పెండింగ్ లో ఉన్న కరీంనగర్ నిజామాబాదు లైన్ పనులు మొదలయ్యాని, తెలంగాణలో అతిపెద్ద రైల్వే టెర్మినెల్ చర్లపల్లి ఆధునికరణ, 580 కోట్లతో కాజిపేటలో రైల్వే మన్యుఫాక్చురింగ్ యూనిట్, రైల్వే బడ్జెట్లో తెలంగాణకు 5337 కోట్ల నిధుల మంజూరుతో అంతర్జాతీయ విమానాశ్రయాలకు ధీటుగా రైల్వే స్టేషన్ ల అభివృద్ధి, అమృత్ రైల్వేస్టేషన్ లలో భాగంగా వరంగల్, బేగంపేట్, కరీంనగర్ రైల్వేస్టేషన్ ల అభివృద్ధికి అడుగులు, ఉడాన్ స్కీం కింద వరంగల్ మామునుర్ కు విమానాశ్రాయం మంజూరు, రామప్ప దేవాలయనికి యునేస్కో గుర్తింపు, రామగుండంలో ఎరువుల ఫ్యాక్టరీ పునరుద్దరణ, అతిపెద్ద ఫ్లోటింగ్ సోలార్ పవర్ ప్లాంట్ ప్రారంభం, మోదీ దూరదృష్టితో ఆర్థిక రంగంలో భారతదేశం సరికొత్త రికార్డు నమూదు చేయడం, కిసాన్ సమ్మాన్ నిధి కింద 11కోట్ల మంది రైతులకు రుణాలు గరీబ్ కళ్యాణ్ అన్న యోజన (వన్ నేషన్ వన్ రేషన్ కింద) ద్వారా ఇప్పటి వరకు 81 కోట్ల మందికి 5 కిలోల ఉచిత బియ్యం, ముద్ర లోన్స్ కింద 20 లక్షల వరకు రుణాలు 3 కోట్ల మంది మహిళలను లక్ష అధికారులను చేయాలన్న లక్ష్యంతో మహిళా సంఘాలకు 0 వడ్డీ రుణాలు ఇలా చెప్పుకుంటూ పోతే 11ఏళ్ల కాలంలో మాటల్లో చెప్పలేనంత అభివృద్ధిని చేసి ప్రధాని మోడీ చూపించారని, అనంతరం 2020 స్థానిక సంస్థలు బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లో జరిగిన ఎన్నికలలో భారతీయ జనతా పార్టీ నుండి 10మంది కార్పొరేటర్లు గా గెలవడం అధికార పార్టీ నాయకుల ఎన్ని ఇబ్బందులు పెట్టిన ఎన్ని ప్రలోభాలకు గురిచేసిన ప్రజలకు ఇచ్చిన మాట కోసం పార్టీ మారకుండా ఐదు సంవత్సరాలు పదవి కాలం విజయవంతంగా పూర్తి చేసుకున్న సందర్భంగా 10మంది కార్పొరేటర్లతో సహా మాజీ అధ్యక్షున్ని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ భారతీయ జనతా పార్టీ తరపున సన్మానం చేయడం జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు తర్రె మల్లేష్ యాదవ్, మాజీ అధ్యక్షులు చెరుకుపల్లి వెంకట రెడ్డి మాజీ కార్పొరేటర్లు తోట శ్రీధర్ రెడ్డి, దడిగ శంకర్, రామిడి మాధురి వీర కర్ణ రెడ్డి, గడ్డం లక్ష్మారెడ్డి, గూడెపు ఇంద్రసేన, నిమ్మల సునీత శ్రీకాంత్ గౌడ్, రామోజీ అమితా శ్రీశైలం చారి, బంగారు అనిత ప్రభాకర్, గౌర రమాదేవి శ్రీనివాస్ తో పాటు రాష్ట్ర జిల్లా మండల స్థాయి నాయకులు వివిధ మోర్చాల నాయకులు, మహిళ నాయకులు భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు బూత్ అధ్యక్షులు, శక్తి కేంద్రం ఇంచార్జిలు పాల్గొన్నారు.



## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన బండి రమేష్

**కూకట్ పల్లి, జూన్ 15 (క్రైమ్ మిర్రర్) :** టిపిసిసి ఉపాధ్యక్షుడు కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ శనివారం మన ప్రియతమ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. రాష్ట్ర పార్టీ ఉపాధ్యక్షుడిగా నియమించినందుకు రమేష్, సీఎం కి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా రమేష్ ని సీఎం అభినందించారు .పార్టీలో మరింత ఉన్నత స్థానానికి ఎదిగేందుకు నియోజకవర్గ అభివృద్ధికి ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని సూచించారు. రాష్ట్రంలో ప్రస్తుత రాజకీయ పరిస్థితులను ఇరువురి నేతలు చర్చించారు.

## భూసేకరణ సర్వే ని అడ్డుకున్న రైతులు

**చిట్యాల క్రైమ్ మిర్రర్:** ఉదయ సముద్రం బ్రాహ్మణ వెల్లంల కుడికాలువ భూసేకరణ సర్వేనీ వట్టిమర్తి గ్రామ రైతులు అడ్డుకున్నారు. పరిహారం నిర్ణయించకుండా సర్వే ఎలా నిర్వహిస్తారని ఈ సందర్భంగా భూ సర్వే కోసం వచ్చిన డిఈ శ్రీనివాస్, ఏఈ రాజశేఖర్ రెడ్డి, సర్వేయర్ రజినీకాంత్ లతో రైతులు మాట్లాడుతూ భూ నిర్వాసిత రైతులకు సరైన నష్టపరిహారం నిర్ణయించే వరకు సర్వే చేయెద్దని గతంలోనే ఆర్డీఓ కోరామని, కానీ ఇప్పుడు పరిహారం విషయం తేల్చకుండా సర్వేకు ఎలా వచ్చారని వారిని నిలదీశారు.బహిరంగ మార్కెట్ రేట్ ప్రకారం పరిహారంకి ఒప్పందం జరిగిన తరువాతనే సర్వే చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా చెరువు కింది నుండి కాల్వ వెళ్తున్నధని అందువల్ల వట్టిమర్తి గ్రామ చెరువులోకి లిఫ్ట్ ద్వారా నీటిని నింపాలని కోరారు. రైతుల డిమాండ్ల విషయాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తానని ఈ సందర్భంగా డిఈ శ్రీనివాస్ తెలిపారు.కలెక్టర్ కల్పించుకుని తమకు న్యాయం చేయాలని ఈ సందర్భంగా రైతులు కోరారు..ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ డైరెక్టర్ నర్రా మోహన్ రెడ్డి, రైతులు నర్రా భిక్షంరెడ్డి ,అక్కెనపల్లి యాదగిరి, నర్రా లవేందర్ రెడ్డి, దూదిగామ స్వామి, దూదిగామ మల్లయ్య,పాలాల యాదయ్య,మేడి వీరస్వామి,నర్రా శ్రీకాంత్ రెడ్డి,లెంకల సత్తి రెడ్డి పాల్గొన్నారు.

# ఆదరణ ఫౌండేషన్ రాందేవ్ ఆసుపత్రి సంయుక్తంగా వైద్య శిబిరం



విశేష ఆదరణతో హర్షం వ్యక్తం చేసిన పిల్లల తల్లిదండ్రులు

**కూకట్ పల్లి, జూన్ 15 (క్రైమ్ మిర్రర్) :** సమాజానికి నిస్వార్థంగా సేవలు అందించడంలో రాందేవ్ ఆస్పత్రి ముందుంటుందని రాందేవ్ హాస్పిటల్ సీఈఓ డాక్టర్ యోబు అన్నారు. ఆదివారం ఆదరణ ఫౌండేషన్ (స్వచ్ఛంద సంస్థ) సహకారంతో రాందేవ్ ఆసుపత్రిలో ఒకటి నుండి 16 సంవత్సరాల లోపు పిల్లలకు ఉచితంగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. వైద్య శిబిరాన్ని రాందేవ్ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కమలాకర్, డాక్టర్ లక్ష్మీ కమలాకర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్న పిల్లలకు జనరల్ స్క్రీనింగ్, ఐ చెకప్, ఇతర వ్యాధులను గుర్తించడానికి రక్త పరీక్షలు ఉచితంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ యోబు మాట్లాడుతూ చిరుప్రాయంలోనే పిల్లలకు ఎలాంటి రోగాలు రాకుండా ఉండడానికి వైద్య శిబిరంలో పలు పరీక్షలు నిర్వహించి పిల్లలకు రోగాల పట్ల అప్రమత్తత ఉండడానికి డాక్టర్లచే పలు సూచనలు చేయించడం జరిగిందన్నారు. పిల్లల వైద్య శిబిరానికి ఆదరణ ఫౌండేషన్ సహకారం అందించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఆదరణ ఫౌండేషన్ అధ్యక్షులు డాక్టర్ అరగెల రఘునాథ్ బాబు మాట్లాడుతూ రాందేవ్ ఆస్పత్రి వైద్యరంగంలో అందిస్తున్న సేవలు అద్భుతం అని కొనియాడారు. ఈ వైద్య శిబిరంలో రాందేవ్ హాస్పటల్ డాక్టర్ సునీత, డాటర్ శృతి, డాక్టర్ మణి, డాక్టర్ ప్రశాంతి, డాక్టర్ సుమిత్ర, కల్పన మంతెన, లీలా సృజన లు వైద్య సేవలందించారు. కార్యక్రమంలో ఆదరణ ఫౌండేషన్ కోశాధికారి భాను వర కుమార్, ప్రధాన కార్యదర్శి పి మేరీ జోన్స్, ఎ. అనిషా, ఎ. సన్నీ ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.



## మన ఆలోచన సాధన సమితి జెండా ఆవిష్కరణ

**సంస్థాన్ నారాయణపుర్, క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపుర్ మండల కేంద్రంలో మన ఆలోచన సాధన సమితి వ్యవస్థాపకులు కటకం నర్సింగ్ రావు ఆదేశాల మేరకు జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోదా మల్లికార్జున్ గౌడ్, వ్యవస్థాపక సభ్యులు వడ్డేపల్లి దశరథ్ విచ్చేసి జెండా ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 37 నియోజకవర్గాల్లో 135 గ్రామంలో జెండా ఆవిష్కరించాలని రాష్ట్ర కమిటీ పిలుపునివ్వడంతో గ్రామ గ్రామాన ఈ కార్యక్రమాలను నిర్వహించడం జరిగిందని తెలిపారు. బీసీల ఐక్యత కోసం ప్రతి బీసీ నాయకులు పోరాడాలని సూచించారు, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు తగిన గుర్తింపు ఇవ్వాలని కొనియాడారు. బీసీ కులాలలో చైతన్యం సఖ్యత కోసం గత నెల రోజులుగా గ్రామ బాట కార్యక్రమాన్ని చేపడుతూ గ్రామాలలో కులవృత్తుల మధ్య సఖ్యత రాజకీయ చైతన్యాన్ని నింపుతూ గ్రామ బాట కార్యక్రమం కొనసాగిస్తూ ఈ వేడుకలను రాష్ట్ర కమిటీ సభ్యులచే నిర్వహించమని అన్నారు. ఈ కార్యక్రమంలో కొప్పు రామకృష్ణ, సింగం కృష్ణ,రాసమల్ల సంపత్, ఏలే నరసింహ, వినుకొండ రాములు, దోర్నాల అంజయ్య, దువ్వ నవీన్ తదితరులు పాల్గొన్నారు

## ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు శుభాకాంక్షలు తెలిపిన - ఉప్పల లింగస్వామి

**సంస్థాన్ నారాయణపూర్,క్రైమ్ మిర్రర్ :ఇ** తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క జన్మదినం సందర్భంగా వారిని నివాసంలో సంస్థాన్ నారాయణపూర్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కొట్టి కోట్టి శేఖర్ తదితరులు పాల్గొన్నారు





## బేగంపేట్‌లో ఘనంగా శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు

ప్రత్యేక పూజలు నిర్వహించిన బండి రమేష్

**కూకట్ పల్లి, జూన్ 15 (క్రైమ్ మిర్రర్) :** కూకట్ పల్లి నియోజకవర్గం బేగంపేట్ లో వేంచేసి ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు ఆదివారం ఘనంగా జరిగాయి. ఆలయ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి ఆహ్వానం మేరకు ముఖ్య అతిథిగా టిపిసిసి ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ హాజరై స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్ధ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ లక్ష్మణ్, రమేష్, విజయ గణపతి దేవాలయ కమిటీ చైర్మన్ రాకేష్, రమాదేవి, నరేష్, భరత్ వంశీ, ఏఎంసీ డైరెక్టర్ అరుణ్ గౌడ్, పెద్ద ఎత్తున భక్తులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీకి శుభాకాంక్షలు తెలిపిన గోపి రజక

బస్వరాజు సారయ్య కి మంత్రిపదవి ఇవ్వాలి ? ఓరుగంటి వెంకటయ్య

**హైదరాబాద్,( క్రైమ్ మిర్రర్):** బహుజనుల ఆశాజ్యోతి అట్టడుగు స్థాయి నుండి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బీసీ మంత్రిగా , సాధించుకున్న తెలంగాణలో ఎమ్మెల్సీగా కాంగ్రెస్ పార్టీలో వివిధ పదవులలో పనిచేసిన అనుభవజ్ఞులైన ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య కి తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) రాష్ట్ర ఉపాధ్యక్షులుగా నియమితులైన శుభ సందర్భంగా ఆదివారం ఓల్డ్ ఎమ్మెల్యే క్వార్టర్స్ లో తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక, రాష్ట్ర కోశాధికారి ఓరుగంటి వెంకటయ్య మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఎమ్మెల్సీ పార్టీ వివిధ ఉన్నత పదవులలో పనిచేసిన అనుభవం ఉన్నందున తక్షణమే మంత్రిపదవి ఇచ్చి గౌరవించాలని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి ని కోరుతున్నామని రాష్ట్ర కోశాధికారి ఓరుగంటి వెంకటయ్య అన్నారు.



# సుమన్ టీవి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బిగ్గెస్ట్ డాక్టర్స్ అవార్డ్స్ 2025

**ఎంపికైన రాందేవ్ రావ్ హాస్పిటల్ డా. కర్ణాకర్, డా. ఛాయాదేవి**

**కూకట్ పల్లి, జూన్ 15 (క్రైమ్ మిర్రర్) :** ఆరోగ్య పరిరక్షణలో వివిధ విభాగాల్లో నిష్ణాతులైన డాక్టర్లను వారి సేవలను గుర్తించి అవార్డ్స్ ప్రకటించారు. ఇందులో భాగంగా రాందేవరావ్ ఆసుపత్రి నుండి ఐదు విభాగాలలో డాక్టర్లను వారి సేవలను గుర్తించారు. రాందేవ్ రావ్ హాస్పిటల్ ఎండి డాక్టర్ కరుణాకర్ కరచెట్టి 52 సంవత్సరాల వైద్య రంగంలో, దేశ రక్షణలోనూ పనిచేశారు. అందువలన ఈ అవార్డుకు ఎంపిక చేయడం హర్షనీయం. రాందేవ్ రావ్ ఆసుపత్రిలోని అన్ని విభాగాలలో అభివృద్ధి చేయడంలో కీలకపాత్ర డాక్టర్ కరుణాకర్ పోషించారు. కరుణాకర్ కి హాస్పిటల్ యాజమాన్యం శుభాకాంక్షలు, కృతజ్ఞతలు తెలియజేశారు. రాందేవ్ రావు హాస్పటల్ లో మరో మహోన్నతమైన వ్యక్తి ప్రొఫెసర్ డాక్టర్ కే ఛాయాదేవి (గైనకాలజిస్ట్) హెచ్ ఓ డి నీ ఈ అవార్డుకు ఎంపిక చేయడం నిజంగా అత్యంత సంతోషాన్ని కలిగిస్తుంది. మొత్తం తన సర్వీసులో ఒక లక్ష యాభై వేలకు పైగా గైనిక్ ప్రసూతి ఆపరేషన్ చేసి, ఇప్పుడు మోనోపాసాలతో వచ్చే సమస్యల మీద ప్రతి శుక్రవారం ఉచిత మోనోపాస్ క్లినిక్ ను నిర్వహిస్తున్నారు. అంతేకాకుండా సర్వైకల్ క్యాన్సర్ అని మహమ్మారి మీద యుద్ధం ప్రకటించి, ఫ్రీ వ్యాక్సినేషన్, హెచ్ పి వి కోర్ టెస్టింగ్, రొమ్ము క్యాన్సర్ మీద అవగాహన, ట్రీట్మెంట్ చేస్తున్నారు. అటూ కుటుంబ పాలనను వృత్తిని సమానంగా చేస్తున్నారు. ఈ అవార్డు డాక్టర్ ఛాయాదేవి కి రావడం అత్యంత గర్వకారణం. అన్ని అమ్ములు అయినా డాక్టర్ రవికుమార్ సుంకర (జనరల్ లాప్రోస్కోప్ సర్జన్),



డాక్టర్ రాజేష్ సుంకర, (ఆర్తో అండ్ జెయింట్ రిప్లేస్మెంట్ సర్జన్) లకు సుమన్ టీవీ అవార్డు వచ్చినందుకు యాజమాన్యం హర్షం వ్యక్తం చేశారు. డాక్టర్ సూర్య కళ (జనరల్ ఫిజీషియన్ మరియు డయాబెటిక్) కు ఈ అవార్డు ఇచ్చినందుకు సుమన్ టీవి కి రాందేవ్ రావ్ ఆసుపత్రి యాజమాన్యం కృతజ్ఞతలు తెలిపారు. అవార్డులు అందుకున్న అందరు డాక్టర్లకు విక్రమ్ రాందేవ్, మీరా రావు, అపర్ణ రావు, ప్రశాంత్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపినట్లు ఆసుపత్రి సీఈఓ డాక్టర్ యోబు తెలిపారు.

# జోరందుకున్న ప్రగతినగర్ వన్ సంక్షేమ సంఘం ఎన్నికల ప్రచారం

**ప్రగతి నగర్ 1లో మౌలిక సదుపాయాలు కల్పించేందుకు నిరంతరం కృషి చేస్తా**

**గడియారం గుర్తుకు ఓటేసి అత్యధిక మెజారిటీతో గెలిపించండి.... అధ్యక్ష అభ్యర్థి మండల సువర్ణ**

**కూకట్ పల్లి, జూన్ 15 (క్రైమ్ మిర్రర్) :** ప్రగతి నగర్ 1లో మౌలిక సదుపాయాలు కల్పించేందుకు నిరంతరం కృషి చేస్తానని, కాలనీ సంక్షేమ సంఘం ఎన్నికలలో గడియారం గుర్తు పై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అధ్యక్ష అభ్యర్థి మండల సువర్ణ ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. శేర్లింగంపల్లి నియోజకవర్గం, కూకట్ పల్లి విజన్ పరిధిలోని ప్రగతి నగర్ 1 సొసైటీ సంక్షేమ సంఘం ఎన్నికల అధ్యక్ష బరిలో మండల సువర్ణ ముందంజలో దూసుకు పోతుంది. ఆదివారం సంక్షేమ సంఘం ఎన్నికలలో భాగంగా గడపగడపకు తిరుగుతూ గడియారం గుర్తు పై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ప్రగతి నగర్ లో ఎల్లప్పుడు ప్రజలకు అందుబాటులో ఉంటూ మా వెన్నంటి తిరిగే మీకే మా ఓటు వేసి గెలిపిస్తామని ఓటర్లు మండల సువర్ణ హామీ ఇచ్చారు. అనంతరం మండల సువర్ణ మాట్లాడుతూ సమస్యాత్మక ప్రదేశాలలో నెలకొన్న సమస్యలపై దృష్టిసారించి ప్రజాక్షేత్రంలో ప్రధానంగా ప్రజా సమస్యలను పట్టించుకునే నాధుడే కరువయ్యారని, ఈ తరుణంలో స్థానిక సమస్యలపై దృష్టి సారించి ప్రజల అభిప్రాయాల మేరకు త్రాగునీరు, వీధి దీపాలు, డ్రైనేజీ,



రోడ్లు, పారిశుద్ధ్య వంటి సమస్యలు తలెత్తకుండా మౌలిక సదుపాయాల కల్పన కోసం తనవంతుగా సమస్యలను పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. అదేవిధంగా అధికంగా నెలకొన్న సమస్యలపై అధికారులతో చర్చించి అట్టి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రగతి నగర్ 1 కాలనీ అభివృద్ధి పథంలో నడవాలి అంటే గడియారం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని అన్నారు. ఒకసారి అవకాశం ఇస్తే కాలనీలో అన్ని రంగాలలో అభివృద్ధి పరిచి ప్రగతి నగర్ 1 కాలనీ అత్యంత సుందరంగా తీర్చిదిద్దుతారు అని కాలనీ ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అరుణ, శకుంతల, ఇంటి యజమానులు తదితరులు పాల్గొన్నారు.

# విమాన ప్రమాదంలో చనిపోయిన వారి కొరకు ప్రత్యేక ప్రార్ధనలు



**కోదాడ జూన్ 15 ( క్రైమ్ మిర్రర్ ) :** కోదాడ: పట్టణములో స్థానిక నయా నగర్ బాప్టిస్ట్ చర్చిలో ఆదివారం జరిగే ఆరాధనలో పాస్టర్ ఏసయ్య ఆధ్వర్యంలో అహ్మదాబాద్ లో జరిగిన విమాన ప్రమాదంలో మరణించిన వారి కొరకు ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించి వారికి నివాళులు అర్పించారు ఈ సందర్భంగా పాస్టర్ యేసయ్య మాట్లాడుతూ విమాన ప్రమాదంలో మరణించిన ప్రయాణికుల ఆత్మలకు ప్రభువైన యేసుక్రీస్తు శాంతి చేకూర్చాలని ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించినామని తెలిపారు మృతుల కుటుంబాలకు దేవుడు ఆదరణ ఓదార్పు ఇవ్వాలని దేవుని ప్రార్థించినట్లు తెలిపారు ముందు ముందు ఇలాంటి ప్రమాదాలు జరగకుండా ప్రభుత్వాలు జాగ్రత్త తీసుకోవాలని మరణించిన కుటుంబాల ను ప్రభుత్వం ఆదుకొని తగు సహాయం చేయాలని కోరారు ప్రత్యేక ప్రార్ధన కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర గిరిజన ఉపాధ్యాయ సంఘం ఉపాధ్యక్షులు జగ్గు నాయక్ భాగ్యశ్రీ చార విజయనంద్ మోజేషు పోయిల సైదులు, రాంబాబు, గురునాథ్, నాగరాజు, రామకృష్ణ, ద్రాక్షావల్లి, రమ్యశ్రీ ,తదితరులు పాల్గొన్నారు



# అనాధలైన పిల్లలకు ఆర్థిక సహాయం

**ఎక్సైజ్ సీఐ బిక్కి గురువయ్య నూతనకల్ (క్రైమ్ మిర్రర్):** ఇటీవల మండల పరిధిలోని చి ల్పకుంట్ల గ్రామానికి చెందిన పంతం పరశరాములు సుభద్ర అనారోగ్యంతో మృతి చెంది వారి పిల్లలు అనాధలుగా దిక్కు లేని స్థితిలో ఉన్నారు.వారి పరిస్థితిని తెలుసుకున్న అదే గ్రామానికి చెందిన ఎక్సైజ్ సీఐ బిక్కి గురువయ్య చిన్నారులను పరామర్శించి వారికి 15 వేల రూపాయలను ఆర్థిక సహాయంగా అందజేశారు .. వారి కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటానని చిన్నారులకు భరోసాలు కల్పించారు ఈ కార్యక్రమంలో కందాల శంకర్ రెడ్డి బొజ్జ శ్రీనివాస్ కూసు సైదులు బత్తుల తిరుమలేశు బొజ్జ విజయ్ సామ వెంకట్ రెడ్డి అనంతుల రాఘవులు కూసు వెంకన్న బిక్కి పరమేశు భువనగిరి లింగయ్య బొజ్జ మల్లయ్య ఇరుగు రమేష్ బొజ్జ మారమ్మ పులుసు నాగేశ్వరావు తొట్ల శ్రీరాములు మరియు కుటుంబ సభ్యులు పాల్గొన్నారుధ

# ఘనంగా మందులపు సాయిబాబా చౌదరి పుట్టినరోజు వేడుకలు

**శుభాకాంక్షలు తెలియజేసిన కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు**



**కూకట్ పల్లి, జూన్ 15 (క్రైమ్ మిర్రర్) :** కూకట్ పల్లి నియోజకవర్గం, కె పి హెచ్ బి డివిజన్ పరిధిలోని సర్దార్ పటేల్ నగర్ లో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మందులపు సాయిబాబా చౌదరి పుట్టినరోజు వేడుకలు వారి నివాసం నందు బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు, రాజకీయ నాయకులు, అభిమానుల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు హాజరై శాలువతో సత్కరించి, పూల బొకే అందించి, కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి నియోజకవర్గ కోఆర్డినేటర్ సతీష్ అరోరా, మాజీ కార్పొరేటర్లు తూము శ్రవణ్ కుమార్, పగుడాల బాబురావు, టిఆర్ఎస్ పార్టీ నాయకులు గౌసుద్దీన్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పుణ్యస్నానానికి వెళ్లి..

**గోదావరిలో మునిగి..ఐదుగురు నగరవాసులు మృతి**

మలక్‌పేట, వారంతా ఒకే కుటుంబానికి చెందిన ఇరవై 20 ఏండ్లలోపు యువకులు.. కుటుంబమంతా కలిసి బాసర సరస్వతీ అమ్మవారి దర్శనానికి వెళ్లారు. గోదావరిలో పుణ్యస్నానానికి వెళ్లి ప్రమాదవశాత్తు నీటమునిగారు. ఆ కుటుంబాల్లో తీరని శోకం మిగిల్చారు. హైదరాబాద్ నగరానికి చెందిన ఐదుగురు యువకులు ఆదివారం బాసరలో గోదావరినదిలో స్నానానికి వెళ్లి ప్రమాదవశాత్తు నీట మునిగి మరణించారు. రాజస్థాన్‌కు చెందిన మూడు కుటుంబాలు నగరంలోని వివిధ ప్రాంతాల్లో నివాసముంటున్నాయి. ఆదివారం బాసర అమ్మవారి దర్శనానికి ఆ కుటుంబాలకు చెందిన 18 మంది వెళ్లారు. ఈ సందర్భంగా ఐదుగురు యువకులు గోదావరి నదిలో పుణ్యస్నానాలు చేస్తుండగా, గల్లంతయ్యారు. గోదావరిలో తేలిన ఇసుక మేట వద్దకు చేరుకుని స్నానాలు చేస్తుండగా, లోతైన ప్రాంతంలో మునిగి చనిపోయారని పోలీసులు చెప్పారు. దిల్‌సుఖ్‌నగర్ శాలివాహననగర్ చెందిన కిరాణా వ్యాపారి ప్రవీణ్ తమ్ముడు రితిక్(22), అతని బంధువు మోహన్(19) ,కుత్బుల్లాపూర్ ప్రాంతానికి చెందిన ముగ్గురు యువకులు రాకేశ్ (20), మదన్ (18), భరత్ (16) గోదావరి నదిలో స్నానానికి వెళ్లి మృతి చెందారు. చనిపోయినవారంతా దగ్గరి బంధువులు కావడం.. ఒకే కుటుంబం నుంచి ముగ్గురిని కోల్పోవడంతో కుటుంబసభ్యులు రోదిస్తున్న తీరు అందరినీ కలిచి వేసింది.

# నగరంలో నకిలీ వైద్యులు

అమాయక ప్రజలే లక్ష్యంగా గ్రేటర్‌లో నకిలీ వైద్యులు చలామణి అవుతున్నారు. అర్హత లేకున్నా వైద్య శస్త్ర చికిత్సలు చేస్తూ రోగుల ప్రాణాలు తీస్తున్నారు. ప్రాణం పోయిన తరువాత తమకేం సంబంధంలేదని బోర్డులు తిప్పుకుంటున్నారు. పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న నకిలీ వైద్యులపై మెడికల్ కౌన్సిల్ చర్యలు తూతూ మంత్రంగా సాగుతుండటం గమనార్హం. చార్మినార్ ప్రాంతంలోని షహీన్ ఆసుపత్రి నిర్వహణ అనుమతి కోసం ఓ వైద్యురాలు తన ధ్రువపత్రాలను ఆ ఆసుపత్రి యాజమాన్యానికి అమ్ముకుంది. తాను వేరే చోట వైద్యం చేసుకుంటుండగా తన పేరుతో ఉన్న ఆ ఆసుపత్రిలో షాహీన్ బేగం, భాషా కలిసి వైద్యం చేస్తున్నారు. బ్యాచ్‌లర్ ఆఫ్ యునాని మెడిసిన్ అండ్ సర్జరీ(బీయూఎంఎస్)కోర్సు చేసిన వీళ్లు అర్హత లేకున్నా వైద్యం చేస్తుండటం గమనార్హం. సర్జరీలు, అబార్షన్లు, ప్రసవాలు చేస్తూ అందినకాడికి దండుకుంటున్నారు.

**రోగి మరణిస్తే బేరసారాలు**

శస్త్ర చికిత్సల సమయంలో వైద్యం వికటించి రోగి మరణిస్తే రోగి బంధువులతో కలిసి ఆ విషయం బయటికి తెలియకుండా బేరసారాలకు దిగుతున్నారు. ఆసుపత్రిపై దాడి చేయకుండా రక్షణ కోసం ప్రైవేట్ మనుషులను పెట్టుకుని అమాయకులను మోసం చేస్తున్నారు. ఈ ఏడాది ఫిబ్రవరి లో కర్నూల్‌కు చెందిన ఓ వివాహిత పురిటి నొప్పులతో షహీన్ దవాఖానలో చేరింది. ఆమెకు ఐదు రోజులు వైద్యమందించి సిజేరియన్ చేశారు. చికిత్స వికటించి ఆమె మృతిచెందింది. ఈ సంఘటన బయటికి రాకుండా ఆసుపత్రి వైద్యులు జాగ్రత్త పడ్డారు. బాధిత కుటుంబానికి నష్టపరిహారం ఇస్తామంటూ ఒప్పించారు.

గ్రేటర్ పరిధిలోని హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల్లో సుమారు పదివేల ప్రైవేట్ ఆసుపత్రులు రిజిస్టర్ కాగా, వాటిలో 70శాతం ఆసుపత్రుల్లో తమ పేరుతో రిజిస్ట్రేషన్ ఉన్న వైద్యులు కాకుండా ఇతరులు వైద్యం చేయడం గమనార్హం.

# ఆర్యవైశ్య సేవా స్ఫూర్తి సమస్త లోకానికి ఆదర్శం



సమస్యలన్నింటినీ పరిష్కరిస్తానన్నారు. ఏ సమస్య ఉన్నతననునేరుగా కలవవచ్చున్నారు. ఆర్యవైశ్య భవన నిర్మాణానికి తన వంతు సహకారం అందిస్తానన్నారు. వాసవి మాత ఆశీర్వాదంతో అతి త్వరలో భవన నిర్మాణానికి పనులుప్రారంభమవుతాని అన్నారు. ఆర్యవైశ్య మహాసభ రాష్ట్రంలోనే అత్యంత బలమైన సంఘం అన్నారు. సూర్యాపేట జిల్లా ఆర్యవైశ్య మహాసభ నూతన కార్యవర్గం సామాజిక సేవ రంగంలో అగ్రస్థానంలో నిలిచి రాష్ట్రంలో పేరుగాంచాలని, నూతన కార్యవర్గానికి ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. ఆర్యవైశ్య మహాసభ జిల్లా మహిళా విభాగం మరింత చైతన్యవంతంగా ఉండాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా మహాసభ పక్షాన ఎమ్మెల్యే ను ఘనంగా సన్మానించారు. రాష్ట్ర మహాసభ అధ్యక్షులు అమరవాది లక్ష్మీనారాయణ మాట్లాడుతూ కోదాడ వైశ్యులు రాజకీయ చైతన్యంలో అగ్రస్థానంలో ఉంటారని కొనియాడారు. రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కల్వ సుజాత మాట్లాడుతూ రాజీవ్ యువ వికాసం ద్వారా పేద ఆర్యవైశ్యులకు ఆర్థిక సహకారం అందిస్తానన్నారు. ఆర్యవైశ్యులు ఐక్యంగా ఉండి తమ హక్కులను సాధించుకోవాలన్నారు. అనంతరం నూతన అధ్యక్షులు వెంపటి వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి ఇమ్మడి సోమనర్సయ్య, కోశాధికారి చల్లా లక్ష్మీకాంత్ తో పాటు కార్య వర్గానికి రాష్ట్ర అధ్యక్షులు అమరవాది లక్ష్మీనారాయణ, మహిళా విభాగంలో ఆర్యవైశ్య మహిళా అధ్యక్షురాలుగా గరినే ఉమామహేశ్వరి, ప్రధాన కార్యదర్శిగా విజయలక్ష్మి, కోశాధికారిగా వెంకటలక్ష్మి తోపాటు కార్యవర్గాన్ని రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు ఉప్పల శారద, జిల్లా రాజకీయ విభాగ చైర్మన్ కక్కిరిని శ్రీనివాస్ మీడియా విభాగ చైర్మన్ వంగవీటి శ్రీనివాసరావు ఎన్నారై విభాగం చైర్మన్ ఇరుకుల చెన్నకేశవరావు వర్కింగ్ ప్రెసిడెంట్ ఓరుగంటి నాగేశ్వరరావు లచే ఇరుకుల్ల రామకృష్ణ ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం జిల్లా యువజన సంఘం అధ్యక్షులుగా బొమ్మిడి అశోక్, ప్రధాన కార్యదర్శిగా చల్ల అశోక్, కోశాధికారిగా స్వామి గణేష్ , ఉపాధ్యక్షులుగా డాక్టర్ భరత్ చంద్ర, ఇమ్మడి అనంత చక్రవర్తి, భరత్ ,సాయి, ప్రవీణ్ లచే రాష్ట్ర ఉపాధ్యక్షులు ఊరే లక్ష్మణ్ ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం ముఖ్య అతిథులను, నూతన కార్యవర్గ సభ్యులను, ఆర్యవైశ్య పెద్దలను ఘనంగా సన్మానించారు. కాగా జిల్లా ప్రమాణ స్వీకార మహోత్సవానికి జిల్లా వ్యాప్తంగా ఆర్యవైశ్యులు తరలివచ్చారు. సభా ప్రాంగణం ఆర్యవైశ్య సోదరులతో మహిళలతో సందడిగా మారింది. జిల్లా ఆర్యవైశ్య మహాసభ మాజీ అధ్యక్షుడు మా శెట్టి అనంత రాములు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పట్టణ ఆర్యవైశ్య ప్రముఖులు, సంఘ నాయకులు అవోపా బాధ్యులు వాసవి క్లబ్స్ బాధ్యులు , జిల్లా లోని వివిధ మండలాల, గ్రామాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు

# ప్రాణం తీసిన మృత్యు తీగలు

**మన్సూరాబాద్,(క్రైమ్ మిర్రర్) :** ఎల్బీనగర్ పోలీస్ స్టేషన్ పరిధి సాగర్ రింగ్ రోడ్డు సమీపంలో దారుణం చోటు చేసుకున్నది. ఫుట్ పాత్ పై నిద్రిస్తున్న ఇద్దరు యాచకులపై 11 కేవీ వైర్లు తెగిపడడంతో ఇద్దరు యాచకులు నిద్రలోనే సజీవ దహనమయ్యారు. పోలీసులు, స్థానికుల కథనం ప్రకారం ఎల్బీనగర్‌లోని సాగర్ రింగ్ రోడ్ సమీపంలోని బాబాయి హోటల్ ఎదురుగా ఉన్న రేణుక ఎల్లమ్మ దేవాలయం ముందు ఫుట్‌పాత్‌పై ప్రతిరోజు ఇద్దరు యాచకులు(ఓ వ్యక్తి తో పాటు మహిళ) నిద్రిస్తుంటారు. రోజూ మాదిరిగానే భిక్షాటన అనంతరం శనివారం రాత్రి ఇద్దరు రేణుక ఎల్లమ్మ తల్లి దేవాలయం వద్ద ఉన్న ఫుట్ పాత్ నిద్రిస్తున్నారు. అర్ధరాత్రి 1:50 సమయంలో పెద్ద శబ్దంతో 11 కేవీ విద్యుత్ వైరు తెగి ఫుట్‌పాత్‌పై నిద్రిస్తున్న కుక్కపై పడ్డాయి. విద్యుత్ షాక్ ప్రభావంతో కుక్క ఎగిరి ఇంకొంత దూరంలో పడే సమయంలో అవే విద్యుత్ తీగలు పక్కనే నిద్రిస్తున్న గుర్తుతెలియని ఇద్దరు యాచకులపై పడ్డాయి. విద్యుత్ వైర్లు మీద పడడంతో కుక్కతో పాటు ఆ యాచకులిద్దరు అక్కడికక్కడే కాలిన గాయాలతో మృతి చెందారు. ఈ సమాచారం అందుకున్న పోలీసులు కేసు నమోదు చేసుకొని మృతదేహాలను ఉస్మానియా దవాఖానకు తరలించారు. మృతులెవరనే విషయం ఇంకా తెలియరాలేదు. కాగా, ఈ ప్రమాదంపై ఎలక్ట్రికల్ డీఈ రాజేందర్ నాయక్ ను వివరణ కోరగా గుర్తు తెలియని వాహనం సమీపంలోని విద్యుత్ స్తంభానికి ఢీకొట్టడం వల్లే ప్రమాదం జరిగినట్లు తెలిపారు. వాహనం గుద్దిన తీవ్రతకు ఇన్సులేటర్ మెటల్ రాడ్ విరిగి విద్యుత్ వైర్లు తెగినట్లు భావిస్తున్నట్లు పేర్కొన్నారు. కానీ ఏ ప్రాంతంలో విద్యుత్ స్తంభానికి వాహనం ఢీ కొట్టిందో డిఈ స్పష్టం చేయలేకపోయారు. మరోవైపు విద్యుత్ స్తంభాలు ప్రమాదానికి గురైనట్లు ఎక్కడా కనిపించలేదని.. తమ తప్పులను కప్పిపుచ్చుకునేందుకు విద్యుత్ అధికారులు ప్రయత్నిస్తున్నట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇద్దరు యాచకులు మృతి చెందిన విషయాన్ని తెలుసుకున్న ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి ఆదివారం ఉదయం సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 11 కేవీ విద్యుత్ వైర్లు తెగిపోవడం అంత సులువైన విషయం కాదని తెలిపారు. విద్యుత్ వైర్లు తెగి పడిన ఘటనలో ఇద్దరు యాచకులు మృతి చెందడం ఎంతో బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రమాదానికి విద్యుత్ అధికారుల నిర్లక్ష్యమా? లేక మరేదైనా కారణం ఉందా? అనే కోణంలో విచారణ చేపట్టాల్సి ఉందన్నారు.